COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
తేది : 01 ఏప్రిల్, 2022.

**కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి.**

శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది. కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

దేశంలో ఏర్పాటు చేస్తామన్న ఆరు అణువిద్యుత్ కేంద్రాల్లో అతి పెద్దది ఈ కేంద్రమే. ఏదైనా ప్రమాదం జరిగితే ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలోని భూభాగాలు, సముద్ర తీరప్రాంతంలోని ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుంది. పర్యావరణానికి, ప్రజల మనుగడకు కూడా ప్రమాదకారి అయిన ఈ కేంద్రాన్ని రాష్ట్రంలో పెట్టొద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్నా కేంద్రం తన ప్రయత్నాలను ఆపడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా సామర్థ్యం ఉన్న అమెరికా, రష్యా, జపాన్ వంటి దేశాలే అణువిద్యుత్ కేంద్రాన్ని ప్రమాదకరమని భావించి నిరాకరించారు. తమ దేశాల్లోని కేంద్రాలను మూసివేస్తున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం దాన్ని మన దేశంలో అనుమతించడం గర్హనీయం. వెస్టింగ్‌హౌస్ కంపెనీ ఉత్పత్తి చేసే ఎపి 1000 అనే రియాక్టర్లు ఇంతవరకూ ప్రపంచంలో ఎక్కడా ఉపయోగించబడలేదు. గుజరాత్‌లో దీన్ని పెట్టాలని మొదట ప్రతిపాదన వచ్చినా అక్కడి ప్రజలనుండి వ్యతిరేకత రావడంతో ఆంధ్రప్రదేశ్‌పై రుద్దింది. రాష్ట్రం కోసమే ఇచ్చినట్లుగా బిజెపి కపట ప్రేమను ప్రదర్శిస్తున్నది.

1208 మెగావాట్ల సామర్థ్యంతో 6 రియాక్టర్లతో కూడిన ఈ అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుతో 8 వేల మందికి ఉపాధి దొరుకుతుందని సాకుగా చూపుతున్నారు. ఒకవైపు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తూ 20 వేలమందికి పైగా ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటుకు అమ్మేస్తామని చిందులు తొక్కుతూ మరోవైపు అత్యంత ప్రమాదకరమైన అణువిద్యుత్ కేంద్రంతో 8 వేలమందికి ఉపాధి కల్పిస్తామనడం పూర్తిగా అసంబద్ధం. ఎట్టి పరిస్థితుల్లోను రాష్ట్ర ప్రభుత్వం దీనికి అంగీకరించకూడదు. కేంద్రం నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ఒత్తిడి తేవాలని కోరుతున్నాము. రాష్ట్రానికి తీవ్ర ప్రమాదకారి అయిన అణువిద్యుత్ కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ప్రజలు, మేధావులు, పర్యావరణవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజలకు చౌకగా విద్యుత్‌ను అందించగలిగే పర్యావరణహితమైన పవర్ ప్లాంట్‌ల ఏర్పాటుపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి